# ప్రశ్నావళి

**1. దశరథుని కాలంలో అంగదేశపు రాజు ఎవరు?**

  **1) అంగుడు 2)కుశధ్వజుడు 3) రోమపాదుడు 4) అశ్వపతి**

**2. లక్ష్మణుడి కొడుకు పేరు ఏమిటి?**

  **1) శత్రుఘాతి 2) అంగదుడు 3) తక్షుడు 4) పుష్కరుడు**

**3. రామాయణం ప్రకారం, శివుడు మన్మథుడిని బూది చేసిన స్థలం ఏది?**

  **1) సిద్ధాశ్రమం 2) కామాశ్రమం 3) ధర్మారణ్యం 4) కుశస్థలి**

**4. సుగ్రీవుడు వానరులకు చెప్పినదానిని బట్టి, వస్తువుల నీడలను బట్టి ఆ వస్తువులను లాగేసుకొనే రాక్షసి ఎవరు?**

  1) **సింహిక 2) సురస 3) లంక 4) అయోముఖి**

5. కైక సోదరుడి పేరు ఏమిటి?

  1) **యుధాజిత్తు** 2) విశ్వజిత్తు 3) సర్వజిత్తు 4) ఇంద్రజిత్తు

6. రామాయణం ప్రకారం, శివుడు అంధకుడిని ఎక్కడ సంహరించాడు?

  1) ధర్మారణ్యం **2) శ్వేతారణ్యం** 3) దండకారణ్యం 4) నైమిశారణ్యం

7. రామాయణం ప్రకారం, శునఃశేపుడు విశ్వామిత్రుడికి ఏమౌతాడు?

  1) అల్లుడు **2) మేనల్లుడు** 3) అన్న కొడుకు 4) కొడుకు

8. సగరుడి యాగాశ్వాన్ని తిరిగి తెచ్చినది ఎవరు?

  1) అసమంజుడు 2) దిలీపుడు 3) ప్రదీపుడు **4) అంశుమంతుడు**

9. ఈ క్రిందివారిలో ఎవరిని హనుమంతుడు అశోకవనంలో చంపాడు?

  1) **భాసకర్ణుడు** 2) వజ్రముష్టి 3) మహాకాయుడు 4) అతికాయుడు

10. అగస్త్యుడి భార్య ఎవరు?

  1) మదయంతి 2) కేశిని **3) లోపాముద్ర** 4) శ్రీమతి

11. దశరథుడి చేత పుత్రీయేష్టిని చేయించిన ఋశ్యశృంగుడు, దశరథుడికి ఏమౌతాడు?

  1) బావమరది 2) ఏమీ కాడు **3) అల్లుడు** 4) మిత్రుడు

12. అతికాయుడు ఎవరి చేతిలో చనిపోయాడు?

  1) హనుమంతుడు **2) లక్ష్మణుడు** 3) రాముడు 4) సుగ్రీవుడు

13. వానరులలో, మైందుడి కవల సోదరుడి పేరు ఏమిటి?

  1) రంభుడు 2) రభసుడు 3) తారుడు **4) ద్వివిదుడు**

14. వనవాసకాలంలో సీతకు అనేకవస్తువులు కానుకగా ఇచ్చినది ఎవరు?

  1) జనకుడు 2) భరద్వాజుడు **3) అనసూయ** 4) అరుంధతి

15. శరీరహీనుడవైపొమ్మని వసిష్ఠుడిని శపించిన రాజు ఎవరు?

1) **నిమి** 2) ప్రాస్వరోముడు 3) సీరధ్వజుడు 4) పుండ్రుడు

16. అనరణ్యుడు రావణుడిని ఏమని శపించాడు?

1) **తన వంశంలో పుట్టినవాడే రావణుడిని సంహరిస్తాడని** 2) వానరజాతి రావణుడిని సర్వనాశనం చేస్తారని 3) ఒక స్త్రీ కారణంగా రావణుడు నశిస్తాడని 4) లంక రావణుడి చేజారుతుందని

17. సీతను రామునికి అప్పగించుమని రావణుడి తాతలలో ఎవరు అతడికి హితబోధ చేసారు?

1) మాలి 2) సుమాలి **3) మాల్యవంతుడు** 4) కేతుమాలుడు

18. విభీషణుడు రాముడిని చేరినప్పుడు ఎందరు అనుచరులతో కలసి చేరాడు?

1) వేయిమంది **2) నలుగురు** 3) పదిమంది 4) ఆరుగురు

19. రామాయణకాలంలో కేకయదేశపు రాజధాని ఏది?

1) **గిరివ్రజం** 2) శ్రావస్తి 3) కుశవతి 4) సాంకాశ్యం

20. అయోధ్యను నిర్మించినది ఎవరు?

1) ఇక్ష్వాకువు **2) మనువు** 3) రఘువు 4) వివస్వంతుడు

21. రామాయణంలో ఏ భాగాన్ని వాల్మీకి రచించలేదని కొందరు అభిప్రాయపడుతారు?

1) బాలకాండం 2) యుద్ధకాండంలో చివరి భాగం 3) కిష్కింధాకాండం **4) ఉత్తరకాండం**

22. ఈ క్రింది వారిలో ఎవరి ముక్కు చెవులను లక్ష్మణుడు కోయలేదు?

1) తాటక 2) అయోముఖి 3) శూర్పణఖ **4) అనల**

23. శుక్రుడి కుమార్తె ఐన అరజను బలాత్కరించి, ఆ ఋషి శాపానికి గురి ఐన రాజు ఎవరు?

1) అసమంజసుడు 2) పద్మాక్షుడు **3) దండుడు** 4) సురథుడు

24. రామాయణంలో మొత్తం ఎన్ని కాండాలు ఉన్నాయి?

1) **7** 2) 6 3) 8 4) 5

25. ఆకాశగంగను పాతాళానికి తెచ్చిన రాజు ఎవరు?

1) దిలీపుడు 2) అంశుమంతుడు **3) భగీరథుడు** 4) అగ్నివర్ణుడు

26. మొదట యక్షస్త్రీ ఐ ఉండి, అగస్త్యుడి శాపం వలన రాక్షసిగా మారినది ఎవరు?

1) సరమ **2) తాటక** 3) అయోముఖి 4) అజాముఖి

27. శూర్పణఖ భర్త పేరు ఏమిటి?

1) వజ్రదంష్ట్రుడు 2) విద్యున్మాలి 3) వజ్రముష్టి **4) విద్యుజ్జిహ్వుడు**

28. సౌదాసుడికి ఉన్న మరొక పేరు ఏమిటి?

1) కకుత్స్థుడు 2) శీఘ్రగుడు 3) నాభాగుడు **4) కల్మాషపాదుడు**

29. జటాయువు తండ్రి ఎవరు?

1) వసువు **2) అనూరుడు** 3) గరుత్మంతుడు 4) సంపాతి

30. రావణుడిని బంధించిన అర్జునుడి రాజధాని ఏది?

1) వింధ్యావళి **2) మాహిష్మతి** 3) పుష్కలావతి 4) అంగదీయం

31. రాముడిని చూడటానికి చిత్రకూటానికి పోతున్న భరతుడికి అద్భుతమైన విందును ఏర్పాటు చేసిన మహర్షి ఎవరు?

1) అత్రి 2) అగస్త్యుడు **3) భరద్వాజుడు** 4) వసిష్ఠుడు

32. విశ్వామిత్రుడు ఎవరి మీద మాత్సర్యంతో బ్రహ్మర్షిపదం సాధించాడు?

1) అంగిరసుడు **2) వసిష్ఠుడు** 3) బృహస్పతి 4) భృగువు

33. విశ్వామిత్రుడు రామునికి ఇచ్చిన అస్త్రాలు/ అధిష్ఠానదేవతలు ఏ ప్రజాపతి సంతానం అని రామాయణం చెపుతుంది?

1) **భృశాశ్వుడు** 2) హరిదశ్వుడు 3) సప్తాశ్వుడు 4) యువనాశ్వుడు

34. ఈ క్రిందివారిలో రావణుడి భార్య ఎవరు?

1) హేమ 2) కాలిని **3) ధాన్యమాలిని** 4) చారుహాసిని

35. కేకయరాజుకు ఉన్న మరొక పేరు ఏమిటి?

1) విశ్వపతి **2) అశ్వపతి** 3) మాయాపతి 4) క్షమాపతి

36. ఇంద్రజిత్తు చేత శుక్రుడు సప్తయాగాలను లంకలో ఎక్కడ చేయించాడు?

1) అశోకవనం 2) చైత్రరథం **3) నికుంభిల** 4) మధువనం

37. తల్లి గర్భంలో ఉండగా సవతి తల్లులు తన తల్లికి విషం పెట్టినా సురక్షితంగా పుట్టిన రాజు, తరువాత కాలంలో ఏ పేరుతో ప్రసిద్ధుడైనాడు?

1) ధుంధుమారుడు 2) యౌవనాశ్వుడు **3) సగరుడు** 4) కకుత్స్థుడు

38. అహల్య కొడుకు ఎవరు?

1) **శతానందుడు** 2) మధుచ్ఛందుడు 3) దృఢనేత్రుడు 4) ఋచీకుడు

39. ఈ క్రిందివానిలో రామాయణానికి పేరు కానిది ఏది?

1) సీతాచరితం **2) ఆర్షసంహిత** 3) పౌలస్త్యవధం 4) ఆదికావ్యం

40. రామాయణంలోని ఏ కాండంలో ఆదిత్యహృదయం ఉన్నది?

1) బాలకాండం **2) యుద్ధకాండం** 3) ఆరణ్యకాండం 4) ఉత్తరకాండం

41. విశ్వామిత్రుడి తండ్రి గాధికి ఉన్న మరొక పేరు ఏమిటి?

1) కుశాంబుడు 2) కుశనాభుడు **3) కుశికుడు** 4) కుశస్తంబుడు

42. రాముడు సముద్రుడి మీద సంధించిన బాణాన్ని ఎక్కడ వేయుమని చెప్పాడు?

1) ఆభీరవాటి **2) ద్రుమకుల్యం** 3) సౌభద్రం 4) ప్రభాసం

43. శివుడి ఆనను పొరబాటున ఉల్లంఘించి తత్ఫలితంగా స్త్రీగా మారిన రాజు ఎవరు?

1) ఆయువు 2) ఆధూర్తరజస్సు **3) ఇలుడు** 4) విశాలుడు

44. ఏ విద్య ప్రభావంతో, ఒక వ్యక్తికి సంబంధించిన గతవిషయాలన్నిటిని తెలుసుకోవచ్చును?

1) సంవర్తిని 2) ప్రవర్తిని **3) ఆవర్తిని** 4) నివర్తిని

45. శివుడు ఇంద్రజిత్తుకు ప్రసాదించిన మాయావిద్య ఏది?

1) ఆసురి **2) తామసి** 3) తిరస్కరిణి 4) మోహిని

46. ఇంద్రజిత్తు నాగపాశాలనుండి రామలక్ష్మణులను ఎవరు విడిపించారు?

1) సుషేణుడు 2) హనుమంతుడు 3) జాంబవంతుడు **4) గరుడుడు**

47. లక్ష్మణుడు ఏ అస్త్రంతో ఇంద్రజిత్తును సంహరించాడు?

1) **ఐంద్రం** 2) బ్రహ్మాస్త్రం 3) రౌద్రం 4) పాశుపతం

48. సీతను, శివధనుస్సును తనకు అప్పగించుమని జనకుడిమీద దాడికి వచ్చి ఓడిపోయిన రాజు ఎవరు?

1) రథంతరుడు 2) కుక్షి **3) సుధన్వుడు** 4) దుష్యంతుడు

49. వాతాపి, ఇల్వలుడు అనే ఇద్దరు రాక్షసులను మట్టుబెట్టిన ముని ఎవరు?

1) విశ్వామిత్రుడు **2) అగస్త్యుడు** 3) మతంగుడు 4) త్రిజటుడు

50. మారీచుడి తండ్రి ఎవరు ?

1) విందుడు 2) ఉపవిందుడు **3) సుందుడు** 4) ఉపసుందుడు

51. జాంబవంతుడి అన్న ఎవరు?

1) తామ్రుడు 2) నమ్రుడు 3) కమ్రుడు **4) ధూమ్రుడు**

52. వాలి తండ్రి పేరు ఏమిటి?

1) తారుడు 2) మరీచిమాలి **3) ఋక్షరజస్సు** 4) ఋక్షుడు

53. సీతాన్వేషణకు పోయిన వానరులు వింధ్యపర్వతంలోని ఏ గుహలో చిక్కుబడ్డారు?

1) **ఋక్షవనం** 2) తామ్రవనం 3) హరివనం 4) ప్రభావనం

54. శబరి ఏ మునిని సేవిస్తూ ఉండేది?

1) తండువు **2) మతంగుడు** 3) ఋశ్యుడు 4) సుదాంతుడు

55. సీతను వెదకటానికి ఉత్తరదిక్కుకు పోయిన వానరబృందానికి నాయకుడెవరు?

1) వినతుడు **2) శతబలి** 3) సుషేణుడు 4) అంగదుడు

56. రాముడిమీద ప్రతీకారంగా సీతను అపహరించుమని రావణుడిని మొదటిగా ప్రేరేపించినది ఎవరు?

1) శూర్పణఖ **2) అకంపనుడు** 3) మాల్యవంతుడు 4) మహోదరుడు

57. కబంధుడు పూర్వజన్మలో ఎవరు?

1) యక్షుడు **2) గంధర్వుడు** 3) సిద్ధుడు 4) దైత్యుడు

58. జనస్థానంలో రాముడి చేతిలో హతుడైన ఖరుడి కొడుకు ఎవరు?

1) **మకరాక్షుడు** 2) ధూమ్రాక్షుడు 3) రక్తాక్షుడు 4) శోణాక్షుడు

59. రామాయణంలో మొత్తం దాదాపుగా ఎన్ని శ్లోకాలు ఉన్నాయి?

1) 25000 2) 26000 **3) 24000** 4) 23000

60. సీత గురించి ప్రజలలో ఉన్న కింవదంతిని రాముడికి తెలిపినది ఎవరు?

1) కూటుడు 2) సురాజుడు 3) దంతవక్త్రుడు **4) భద్రుడు**

61. రామాయణకాలంలో కాశీరాజ్యపు రాజు ఎవరు?

1) వితర్దనుడు 2) సంతర్దనుడు **3) ప్రతర్దనుడు** 4) నితర్దనుడు

62. రామాయణంలో సుందరకాండము ఎన్నవది?

1) **5 వది** 2) 4 వది 3) 3 వది 4) 2 వది

63. లంకాయుద్ధంలో సుగ్రీవుడిని బంధించి తీసుకొని పోయినది ఎవరు?

1) ఇంద్రజిత్తు **2) కుంభకర్ణుడు** 3) అతికాయుడు 4) అకంపనుడు

64. రావణుడి తల్లి ఎవరు?

1) కుంభీనసి **2) కైకసి** 3) పుష్పోత్కట 4) రాక

65. వేదవతి తండ్రి ఎవరు?

1) విదేహుడు 2) ధర్మధ్వజుడు **3) కుశధ్వజుడు** 4) కేశిధ్వజుడు

66. రావణుడు మొదట ఎక్కడ నివసించేవాడు?

1) హిమాలయాలలో **2) శ్లేష్మాతకవనంలో** 3) ధర్మారణ్యంలో 4) క్రౌంచవనంలో

67. కుంభుడు, నికుంభుడు ఎవరి కొడుకులు?

1) రావణుడి 2) విభీషణుడి **3) కుంభకర్ణుడి** 4) ప్రహస్తుడి

68. తన కనుల ముందు ఏ పక్షిని కొట్టినందుకు వేటగాడిపై వాల్మీకి కోపగించాడు?

1) సారస 2) లక్షణ **3) క్రౌంచం** 4) కారండవం

69. రాముడి పనుపున భరతుడు జయించిన రాజ్యం ఏది?

1) మల్లరాజ్యం **2) గంధర్వరాజ్యం** 3) కరూశరాజ్యం 4) విదర్భరాజ్యం

70. వాలిసుగ్రీవుల పోరులో తనకు గుర్తుగా రాముడు సుగ్రీవుడి మెడలో వేయించిన తీగ ఏమిటి?

1) సిందూరం 2) మాలతి **3) గజపుష్పి** 4) మాధవి

71. రావణుడి పూర్వవృత్తాంతాలను రాముడికి చెప్పినది ఎవరు?

1) **అగస్త్యుడు** 2) వాల్మీకి 3) భరద్వాజుడు 4) విశ్వామిత్రుడు

72. భగీరథుడి వెంట పోయే గంగానది ఒక ముని ఆశ్రమాన్ని ముంచెత్తటం వలన ఏ పేరు తెచ్చుకొన్నది?

1) భాగీరథి 2) త్రిపథగ **3) జాహ్నవి** 4) సప్తపథ

73. శివుడి తలమీదినుండి నేలకు దూకిన గంగాప్రవాహం మొట్టమొదటిగా ఏ ప్రదేశంలో పడింది?

1) త్రికూటం **2) బిందుసరస్సు** 3) ఇంద్రద్యుమ్నం 4) చక్రవాకం

74. జాలరుల నాయకుడు గుహుడి నివాసంఎక్కడ?

1) ఏలాధానం **2) శృంగిబేరం** 3) నందిగ్రామం 4) వసుపురం

75. మహాప్రస్థానం చేసిన రాముడు ఏ రేవుదగ్గర సరయూనదిలోనికి ప్రవేశించాడు?

1) సంప్రతారం **2) గోప్రతారం** 3) భూప్రతారం 4) జనప్రతారం

76. రాముడు ఏ నది ఒడ్డున అశ్వమేధయాగాన్ని చేసాడు?

1) ఇక్షుమతి 2) శోణ **3) గోమతి** 4) చర్మణ్వతి

77. రావణుడికి శివుడు ప్రసాదించిన కత్తి పేరు ఏది?

**1) చంద్రహాసం** 2) చంద్రాయుధం **3) చంద్రముఖం 4) చంద్రశక్తి**

78. రాముడి భవిష్యత్తు గురించి, అతడికి రాగల కష్టాల గురించి, రాముడి బాల్యంలోనే దశరథుడికి వివరించిన ఋషి ఎవరు?

1) వసిష్ఠుడు 2) వామదేవుడు 3) జాబాలి **4) దుర్వాసుడు**

79. రాముడికి సుగ్రీవుడి గురించి మొదటగా తెలియజేసినది ఎవరు?

1) శబరి 2) అగస్త్యుడు 3) హనుమంతుడు **4) కబంధుడు**

80. జనస్థానం ఎక్కడ ఉన్నది?

1) నర్మదా తీరాన 2) ప్రయాగ దగ్గర **3) దండకారణ్యంలో** 4) హిమాలయాలలో

81. ఇంద్రుడి భార్య ఐన శచీదేవి తండ్రి ఎవరు?

1) హ్రస్వరోముడు 2) దీర్ఘరోముడు 3) స్వర్ణరోముడు 4) పులోముడు

82. సముద్రాన్ని దాటేవిషయంలో, అందరికంటె వృద్ధుడైన జాంబవంతుడు తాను ఎన్ని యోజనాలదూరం దాటగలనని చెప్పాడు?

1) 160 2) 170 3) 80 **4) 90**

83. రాముడిని వనవాసంనుండి మరలించటానికి రాముడితో నాస్తికవాదం చేసినది ఎవరు?

1) వామదేవుడు 2) సుమంత్రుడు **3) జాబాలి** 4) అర్థసాధకుడు

84. భరతుడి జన్మనక్షత్రం ఏది?

1) పునర్వసు **2) పుష్యమి** 3) ఆశ్లేష 4) మఘ

85. ఈ క్రింది వారిలో, కుబేరుడి శాపం వలన విరాధుడు అనే రాక్షసుడిగా మారిన గంధర్వుడు ఎవరు?

1) విశ్వావసువు **2) తుంబురుడు** 3) చిత్రసేనుడు 4) హూహువు

86. ఈ క్రింది వారిలో విశ్రవసుడి సంతతి కానిది ఎవరు?

1) కుబేరుడు 2) రావణుడు **3) విద్యుత్కేశుడు** 4) విభీషణుడు

87. కేకయం నుండి భరతుడు తిరిగి అయోధ్యకు వచ్చేవరకు దశరథుడి శవాన్ని దేనిలో భద్రపరచారు?

1) హిమపేటిక 2) మూలికాకుంభం 3) జలప్రణాళి **4) తైలద్రోణి**

88. ఏ రాజు నిమిత్తంగా విశ్వామిత్రుడు బ్రహ్మసృష్టికి మారుసృష్టి చేసాడు?

1) నిమి 2) హరిశ్చంద్రుడు **3) త్రిశంకుడు** 4) కువలయాశ్వుడు

89. జనస్థానంలో రాముడు ఎంత రాక్షససేనను చంపాడు?

1) 12 వేలు **2) 14 వేలు** 3) 16 వేలు 4) 16 వేలు

90. ఈ క్రింది వారిలో రావణుడిని పరాభవించినది ఎవరు?

1) గయుడు 2) అనరణ్యుడు 3) మాంధాత **4) అర్జునుడు**

91. వేదవతి తండ్రి ఐన కుశధ్వజుడిని చంపిన రాక్షసుడు ఎవరు?

1) జంభుడు **<u>2) దంభుడు</u>** 3) కుంభుడు 4) రంభుడు

92. కిష్కింధలోని రాజవనమైన మధువనానికి రక్షకుడిగా ఉంటూ, అంగదాదివానరుల చేతిలో తన్నులు తిన్న వానరుడు ఎవరు?

1) జ్యోతిర్ముఖుడు **<u>2) దధిముఖుడు</u>** 3) త్రిముఖుడు 4) దధివక్త్రుడు

93. వానరసేనాపతి ఎవరు?

1) సుగ్రీవుడు **<u>2) నలుడు</u>** 3) నీలుడు 4) సుషేణుడు

94. రావణుడి మొదటి పేరు ఏది?

1) వైశ్రవణుడు 2) పౌలస్త్యుడు **<u>3) దశగ్రీవుడు</u>** 4) లంకేశుడు

95. వాలి ఎవరిని చంపిన సందర్భంలో మతంగముని శాపానికి గురైనాడు?

1) **<u>దుందుభి</u>** 2) మాయావి 3) గోనర్దుడు 4) శంబసాదనుడు

96. రావణుడు బ్రహ్మను గురించి తపస్సు చేసినది ఏ పర్వతం మీద?

1) త్రికూటం 2) మహేంద్రం **<u>3) గోకర్ణం</u>** 4) కృష్ణగిరి

97. ఈ క్రింది వారిలో ఎవరు ముందుగా శరీరత్యాగం చేసారు?

1) భరతుడు **<u>2) లక్ష్మణుడు</u>** 3) రాముడు 4) శత్రుఘ్నుడు

98. విదేహదేశపురాజులలో ఎవరికాలంలో దేవతలు శివధనుస్సును వారికి ఇచ్చారు?

1) సీరధ్వజుడు **<u>2) దేవరాతుడు</u>** 3) సుకేతుడు 4) బృహద్రథుడు

99. రామాయణం ప్రకారం, కుబేరుడి తల్లి ఐన దేవవర్ణిని ఎవరి కుమార్తె?

1) తృణబిందువు **<u>2) భరద్వాజుడు</u>** 3) ఉచథ్యుడు 4) అంగిరసుడు

100. ఈ క్రిందివానిలో మయుడు నిర్మించినది ఏది?

1) **లంక** 2) పుష్పకవిమానం **<u>3) ఋక్షవనం</u>** 4) దక్షిణదిక్కున అగస్త్యుడి భవనం

101. పంచాప్సరం అనే సరస్సును సృష్టించిన ముని ఎవరు?

1) ధర్మభృత్తు 2) మతంగుడు **<u>3) మాందకర్ణి</u>** 4) అగస్త్యభ్రాత

102. రావణుడికి, ధాన్యమాలినికి పుట్టిన కొడుకు ఎవరు?

1) మహాకాయుడు **<u>2) అతికాయుడు</u>** 3) మహాపార్శ్వుడు 4) మహోదరుడు

103. లంకాయుద్ధంలో ధూమ్రాక్షుడిని ఎవరు చంపారు?

1) **<u>హనుమంతుడు</u>** 2) నీలుడు 3) మైందుడు 4) కుముదుడు

104. ఈ క్రింది వారిలో ఎవరు రావణుడిని శపించలేదు?

1) నలకూబరుడు 2) బ్రహ్మ 3) నంది **<u>4) శుక్రుడు</u>**

105. నృగమహారాజు శాపం వృత్తాంతాన్ని రాముడు ఎవరికి చెప్పాడు?

1) అగస్త్యుడు **<u>2) లక్ష్మణుడు</u>** 3) వాల్మీకి 4) భరతుడు

106. నలుడు కట్టిన సేతువు వెడలుపు ఎంత?

1) **<u>10 యోజనాలు</u>** 2) 20 యోజనాలు 3) 30 యోజనాలు 4) 40 యోజనాలు

107.సేతువును వానరులు ఎన్ని దినాలలో నిర్మించారు?

1) 3 దినాలు 2) 4 దినాలు **<u>3) 5 దినాలు</u>** 4) 6 దినాలు

108.వాల్మీకికి రామాయణ కథను సంక్షేపంగా చెప్పినది ఎవరు?

1) బ్రహ్మ **<u>2) నారదుడు</u>** 3) బృహస్పతి 4) అగస్త్యుడు

109.రెక్కలు కాలి పడిపోయిన సంపాతిని ఊరార్చిన ముని ఎవరు?

1) కండువు 2) దివాకరుడు **<u>3) నిశాకరుడు</u>** 4) ఆశాకరుడు

110. లంకాయుద్ధంలో ప్రహస్తుడు ఎవరిచేతిలో చనిపోయాడు?

1) సుగ్రీవుడు 2) హనుమంతుడు 3) నలుడు **<u>4) నీలుడు</u>**

111.బ్రాహ్మణశాపానికి గురైన నృగుడు ఏ జంతువు రూపంలో ఉన్నాడు?

1) బల్లి 2) కొండచిలువ **<u>3) తొండ</u>** 4) ఉడుము

112.రాముడి అశ్వమేధయాగం సందర్భంగా రాముడు కుశలవులతో ఎన్ని నాళ్ళు యుద్ధం చేసారు?

1) ఒక్క నాడు 2) ఏడు నాళ్ళు 3) వాళ్ళ మధ్య యుద్ధమే జరుగలేదు. 4) మూడు నాళ్ళు

113. రాముడు శబరిని ఎక్కడ కలసికొన్నాడు?

1) పంచాప్సరఃసరస్సు ఒడ్డున **<u>2) పంపాసరస్సు ఒడ్డున</u>** 3) సుదర్శనసరస్సు ఒడ్డున 4) సౌమనససరస్సు ఒడ్డున

114.రాముడికి వైష్ణవధనుస్సుతోపాటు ఇతరాయుధాలను ఇచ్చినది ఎవరు?

1) విశ్వామిత్రుడు **<u>2) అగస్త్యుడు</u>** 3) పరశురాముడు 4) భృశాశ్వుడు

115.ఈ క్రిందివాటిలో ఏది రామాయణంలో పేర్కొన్న ఆయుధంకాదు?

1) పరశ్వధం 2) భిండిపాలం 3) ముసలం **<u>4) బిభీషిక</u>**

116. పాకశాసనుడు అంటే ఎవరు?

1) నలుడు **<u>2) ఇంద్రుడు</u>** 3) శివుడు 4) రాముడు

117. ఈ క్రింది వానరులలో అగ్ని అంశతో పుట్టినది ఎవరు?

1) నలుడు **<u>2) నీలుడు</u>** 3) గంధమాదనుడు 4) సన్నాదుడు

118. ఏ అప్సరసను బలాత్కరించటం వలన రావణుడికి బ్రహ్మ చేత శాపం తగిలింది?

1) పుండరీక 2) రంభ **<u>3) పుంజికస్థల</u>** 4) హేమ

119. విశ్వామిత్రుడు పశ్చిమదిక్కున తపస్సు చేసిన స్థలం ఏది?

1) **<u>పుష్కరం</u>** 2) సుదర్శనం 3) భౌమం 4) సౌమనసం

120. ప్రహస్తుడు రావణుడికి ఏమౌతాడు?

1) పెదతండ్రి 2) పెదతాత **<u>3) మేనమామ</u>** 4) మేనల్లుడు

121.మరుత్తమహారాజు యాగశాలలో రావణుడిని చూసిన ఇంద్రుడు ఏ రూపంలో పారిపోయాడు?

1) కాకి **2) నెమలి** 3) తొండ 4) మేక

122. వాల్మీకిని ఈ పేరుతో కూడ చెపుతారు.

1) గాత **2) ప్రాచేతసుడు** 3) త్వష్ట 4) సంయముడు

123. ఏ ముని కోపాగ్నిని బడబానలం అని అంటారు?

1) భృగువు 2) చ్యవనుడు **3) ఔర్వుడు** 4) దుర్వాసుడు

124. శివుడి శిరస్సు మీదినుండి వెలువడ్డ గంగ ఎన్ని పాయలుగా చీలి ప్రవహించింది ?

1) ఐదు 2) ఆరు **3) ఏడు** 4) నాలుగు

125. ఈ క్రిందివారిలో ఎవరిమీద బ్రహ్మాస్త్ర ప్రయోగం జరుగలేదు?

1) రావణుడు 2) అతికాయుడు 3) హనుమంతుడు **4) ఇంద్రజిత్తు**

126. వాల్మీకి శిష్యుడి పేరు ఏమిటి?

1) **భరద్వాజుడు** 2) మతంగుడు 3) మాందకర్ణి 4) స్థూలశిరస్సు

127. పాతాళపు రాజధాని ఏది?

1) నాగవతి **2) భోగవతి** 3) రాగవతి 4) యోగవతి

128. మండోదరి తల్లి ఎవరు?

1) హైమ **2) హేమ** 3) ఘృతాచి 4) విష్వాచి

129. కైక దాసి ఐన మంథరను చావగొట్టి వదలినది ఎవరు?

1) భరతుడు **2) శత్రుఘ్నుడు** 3) సుమంత్రుడు 4) సుధన్వుడు

130. రామాయణంలో ముఖశేషుడు అని ఎవరిని పేర్కొన్నారు?

1) **రాహువు** 2) కేతువు 3) శని 4) వాసుకి

131. మధురను నిర్మించిన మధువు, రావణుడికి ఏ వరుస ఔతాడు?

1) తమ్ముడు **2) బావమరది** 3) కొడుకు 4) అల్లుడు

132. ఇంద్రుడు తనకు తగిలిన బ్రహ్మహత్యాకల్మషాన్ని ఎక్కడ వదలించుకొన్నాడు?

1) మరుకాంతారం **2) మలదకరూశం** 3) అపరాంతదేశాలు 4) సముద్రంలో

133. రాముడి కోరిక మేరకు అయోధ్యావాసులందరకు బ్రహ్మ ఏ ఊర్ధ్వలోకాలను ప్రసాదించాడు?

1) **సాంతానికం** 2) స్వర్గం 3) బ్రహ్మలోకం 4) ఇవేవీ కావు

134. భరతుడి భార్య పేరు ఏమిటి?

1) శ్రుతకీర్తి 2) ఊర్మిళ **3) మాండవి** 4) సోమద

135. లవణాసురుడి చేతిలో హతుడైన ఇక్ష్వాకువంశపు రాజు ఎవరు?

1) అనరణ్యుడు **2) మాంధాత** 3) దిలీపుడు 4) ప్రవృద్ధుడు

136. రామరావణుల చివరి యుద్ధంలో రాముడి రథసారథి ఎవరు?

1) కాలకేతువు 2) ప్రగ్రహుడు 3) గోముఖుడు **4) మాతలి**

137. హిమవంతుడి భార్య పేరు ఏమిటి?

1) మేనక **2) మేన** 3) హేమ 4) వారుణి

138. వానరసైన్యంలోనికి రావణుడు పంపిన గూఢచారి ఎవరు?

1) ప్రఘసుడు 2) అనలుడు **3) శుకుడు** 4) ప్రజంఘుడు

139. సముద్రం దాటుతున్న హనుమంతుడిని అడ్డగించిన సురస ఎవరు?

1) దైత్యమాత 2) దేవమాత 3) దానవమాత **4) నాగమాత**

140. సుగ్రీవుడి భార్య ఎవరు?

1) రమ 2) హైమ **3) రుమ** 4) హేమ

141. లంకలోనికి ప్రవేశించబోయే హనుమంతుడిని అడ్డగించి ఓడిపోయినది ఎవరు?

1) శాకిని 2) మోహిని **3) లంక** 4) గ్రాహిణి

142.లవణుడిని ఎవరు చంపారు?

1) భరతుడు 2) రాముడు **3) శత్రుఘ్నుడు** 4) లక్ష్మణుడు

143.లవుడి రాజధాని ఏది?

1) కుశవతి 2) కౌశాంబి **3) శ్రావస్తి** 4) విదిశ

144. కుంభకర్ణుడి భార్య ఎవరు?

1) క్రోధిని **2) వజ్రజ్వాల** 3) రుధిరజ్వాల 4) కుంభిని

145. ఈ క్రింది దేశాలలో మేలుజాతి గుర్రాలకు ప్రసిద్ధం కానిది ఏది?

1) వనాయువు 2) సింధు 3) కాంభోజ **4) కళింగ**

146. అలకాపురానికి మరొక పేరు ఏమిటి?

1) సర్వసుందరం 2) హేమమయం **3) వస్వౌకసారం** 4) భానుమతి

147. వాతాపి అన్న ఎవరు?

1) బిల్వలుడు 2) సుందుడు **3) ఇల్వలుడు** 4) ఉపసుందుడు

148.రాముడు విశ్వామిత్రుడి యాగాన్ని రక్షించినది ఎక్కడ?

1) కామాశ్రమం **2) సిద్ధాశ్రమం** 3) ధర్మాశ్రమం 4) ఆర్షాశ్రమం

149. దేవతలకు సురలు అనే పేరు ఎలా వచ్చింది?

1) సురను తిరస్కరించటం వలన, **2) సురను స్వీకరించటం వలన,** 3) సురను గెలవటం వలన, 4) సురకు ఓడిపోవటం వలన

150. ఋశ్యశృంగుడి తండ్రి పేరు ఏమిటి?

1) **విభండకుడు** 2) సుదర్శనుడు 3) మహోదయుడు 4) అజీగర్తుడు

151. దండకారణ్యంలోనికి ప్రవేశించగానే రాముడి చేతిలో మరణించిన మొదటి రాక్షసుడు ఎవరు?

1) మారీచుడు 2) ఖరుడు 3) త్రిసిరుడు **4) విరాధుడు**

152. పతివ్రత సావిత్రి మామ పేరు?

1) విద్యుత్సేనుడు **2) ద్యుమత్సేనుడు** 3) వీరసేనుడు 4) శూరసేనుడు

153. యయాతి, పూరువుల వృత్తాంతాన్ని లక్ష్మణుడికి ఎవరు చెప్పారు?

1) వాల్మీకి **2) రాముడు** 3) సుమంత్రుడు 4) భరతుడు

154. లంకానగరాన్ని కుబేరుడినుండి స్వాధీనంచేసుకొమ్మని రావణుడికి మొదట ఎవరు బోధించారు?

1) **మాల్యవంతుడు** 2) ప్రహస్తుడు 3) విశ్రవస్సు 4) కైకసి

155. విశ్వామిత్రుడి నూరుగురు మేనత్తలను పెళ్ళాడి, వాళ్ళకు ఉన్న గూని మూపులను చక్కచేసిన రాజు ఎవరు?

1) సూర్యదత్తుడు 2) దేవదత్తుడు **3) బ్రహ్మదత్తుడు** 4) విశ్వదత్తుడు

156. బ్రహ్మలోకానికి ఉన్న మరొక పేరు ఏమిటి?

1) పరమపదం 2) శాశ్వతలోకం 3) తపోలోకం **4) సత్యలోకం**

157. రామాయణం ప్రకారం, ఈ క్రిందివారిలో ఎవరికి బ్రహ్మాస్త్రం తెలియదు?

1) ఇంద్రజిత్తు 2) విభీషణుడు 3) లక్ష్మణుడు **4) రావణుడు**

158. భరతుడు జయించిన గంధర్వరాజు ఎవరు?

1) బభ్రువు **2) శైలూషుడు** 3) శిగ్రువు 4) గోనర్దుడు

159. హనుమంతుడికి తన శక్తి తనకు తెలియకపోయేటట్లు శపించినది ఎవరు?

**1) భృగ్వంగిరసులు** 2) వాసిష్ఠులు 3) మహోదయుడు 4) దుర్వాసుడు

160. అనుదినం సూర్యుడిని బాధించే రాక్షసులు ఎవరు?

1) సందేహులు **2) మందేహులు** 3) క్రోధవశులు 4) సౌమనసులు

161. నివాతకవచుల నివాసస్థానం ఏది?

1) భోగవతి 2) ప్రాగ్జ్యోతిషం 3) మణిపురి 4) మధుపురి

162. కిష్కింధ సమీపంలోని వానరరాజుల రాజవనం ఏది?

1) ఇక్షువణం **2) మధువనం** 3) కీశవనం 4) శ్వేతవనం

163. మనువు ఎవరు?

1) భరద్వాజుడి భార్య 2) తృణబిందుడి భార్య **3) కాశ్యపుడి భార్య** 4) భృగువు భార్య

164. ఈ క్రింది వారిలో మయుడి సంతతి కానిది ఎవరు?

1) దుందుభి 2) మాయావి 3) మండోదరి **4) అయోముఖి**

165. రావణుడితో యుద్ధానికి సిద్ధపడ్డ మరుత్తుడిని వారించినది ఎవరు?

1) ఓంకారుడు 2) మోదనుడు 3) క్రతువు **4) సంవర్తుడు**

166. మారుతులు ఎవరి సంతానం?

1) **దితి** 3) అదితి 3) మనువు 4) దనువు

167. సీతను బలాత్కారంతో వశం చేసుకొమ్మని రావణుడికి చెప్పినది ఎవరు?

1) మహాకాయుడు **2) మహాపార్శ్వుడు** 3) మహాదంష్ట్రుడు 4) మహాగ్రీవుడు

168. ఈ క్రిందివారిలో, రాముడితోపాటు మహాప్రస్థానం చేసినది ఎవరు?

1) **సుగ్రీవుడు** 2) లక్ష్మణుడు 3) జాంబవంతుడు 4) హనుమంతుడు

169. జనస్థానంలో ఖరుడి సేనాపతులు ఎందరు?

1) 16 మంది 2) 15 మంది **3) 14 మంది** 4) 7 గురు

170. పరశురాముడి నివాసం ఎక్కడ?

1. గోకర్ణం **2) మహేంద్రం** 3) మలయం 4) పారియాత్రం

171. త్రిశంకుడి చేత తాను చేయిస్తున్న యాగానికి రానికారణంగా, విశ్వామిత్రుడు ఏ మునిని శపించాడు?

1) ధర్మభృత్ 2) మహోదయుడు 3) నిశాకరుడు 4) ప్రమోదనుడు

172. రాముడిని దూరంగా తీసుకొనిపోవటానికి బంగారు లేడి రూపం తాల్చే ఉపాయాన్ని మారీచుడికి ఎవరు చెప్పారు?

1) కాలనేమి 2) అది మారీచుడి సొంత ఊహ 3) రావణుడు 4) మత్తానీకుడు

173. ఇంద్రజిత్తు మొదటిపేరు ఏమిటి?

1) మేఘమాలి **2) మేఘనాదుడు** 3) విద్యున్మాలి 4) విద్యుత్కేశుడు

174. స్వయంప్రభ ఎవరి కూతురు?

1) రుద్రసావర్ణి 2) బ్రహ్మసావర్ణి **3) మేరుసావర్ణి** 4) సూర్యసావర్ణి

175. మైనాకుడు ఎవరి కొడుకు?

1) మేరువు **2) హిమవంతుడు** 3) గంధమాదనం 4) పారియాత్రము

176. రామాయణం ప్రకారం, తండ్రి శాపం కారణంగా రాజ్యాధికారాన్ని కోల్పోయిన యదువు, ఎక్కడ నివసించాడు?

1) బదరికావనం 2) వామనాశ్రమం **3) క్రౌంచవనం** 4) ధర్మారణ్యం

177. అవతారం చాలించే సమయం వచ్చిందని రాముడిని ఎచ్చరించటానికి వచ్చినది ఎవరు?

1) ఇంద్రుడు 2) బ్రహ్మ **3) కాలుడు** 4) వరుణుడు

178. ఏ యాగం చేయదలచుకొని, దానిని నిరమించుకొని , రాముడు అశ్వమేధం చేసాడు?

1) బహుసువర్ణకం 2) పౌండరీకం **3) రాజసూయం** 4) వాజపేయం

179. సీత రావణుడి చెరలో లంకలో ఉన్నదని వానరులకు తెలిపినది ఎవరు?

1) జటాయువు 2) సుదర్శనుడు **3) సంపాతి** 4) ఖగుడు

180. రాముడు ఎన్ని సంవత్సరాలు రాజ్యం చేసాడు?

1) పది వేలు **2) పదొకండు వేలు** 3) పన్నెండు వేలు 4) పదుమూడు వేలు

181. తపస్సు చేసి కుబేరుడితో సమానమైన వైభవాన్ని పొందుమని రావణుడికి ఎవరు బోధించారు?

1) **తల్లి కైకసి** 2) మేనమామ ప్రహస్తుడు 3) తాత మాల్యవంతుడు 4) తండ్రి విశ్రవుడు

182.రాజ్యాభిషేకసమయంలో రాముడికి ఇంద్రుడు ఏ బహుమతిని పంపాడు?

1) కేయూరాలు **2) ముక్తాహారం** 3) కిరీటం 4) పారిజాతమాలిక

183. ఈ క్రిందివానిలో, ద్రోణగిరిలోని ఓషధులలో లేనిది ఏది?

1) సౌవర్ణకరణి 2) సంజీవకరణి **3) సురూపకరణి** 4) సంధానకరణి

184. ఏ రాక్షసుడితో పోరుతున్నప్పుడు కైక రావణుడికి సాయం చేసింది?

**1)** శంబసాదనుడు 2) శంబుడు **3) శంబరుడు** 4) శమీకుడు

**185. విశ్వామిత్రుడి పూర్వవృత్తాంతాన్ని జనకాదులకు చెప్పినది ఎవరు?**

1) **వసిష్ఠుడు 2) జాబాలి** 3) శతానందుడు **4) వామదేవుడు**

186. దశరథుడి పట్టపుటేనుగు ఏది?

1) భద్రం 2) పంచభద్రం **3) శత్రుంజయం** 4) సుదర్శనం

187. కుమారస్వామి జన్మించిన ప్రదేశం ఏది?

1) పద్మవనం 2) క్రౌంచవనం **3) శరవణం** 4) సిద్ధవనం

188. రావణుడికి ఆ పేరు (రావణుడు అనే పేరు) ఎవరు పెట్టారు?

1) విశ్రవసుడు 2) బ్రహ్మ **3) శివుడు** 4) శుక్రాచార్యుడు

189. ఎవరి శాపం వలన దండకారణ్యం, జనస్థానం, ఏర్పడ్డాయి?

1) బ్రహ్మ 2) విశ్వామిత్రుడు **3) శుక్రుడు** 4) గౌతముడు

190. విబీషణుడి భార్య సరమ, ఎవరి కూతురు?

1) విశ్వావసువు **2) శైలూషుడు** 3) గ్రామణి 4) శుభ్రుడు

191. చిత్రకూటం నుండి పంచవటికి పోతూ, దారిలో సీత పూజించిన మహిమాన్వితమైన వృక్షం ఏది?

1) సుభద్రం 2) భారుండం **3) శ్యామం** 4) సత్యోపయాచనం

192. జటాయువు తల్లి ఎవరు?

1) భాసి 2) శుకి **3) శ్యేని** 4) వినత

193. తాటక తండ్రి ఎవరు?

1) సుకేశుడు **2) సుకేతుడు** 3) సుదాసుడు 4) సుభాసుడు

194. వాలి బారిన పడకుండ సుగ్రీవుడు ఏ కొండ మీది గుహలో దాగి ఉన్నాడు ?

1) ప్రస్రవణం 2) మాల్యవంతం **3) ఋశ్యమూకం** 4) త్రికూటం

195. రాముడు సుబాహుడి మీద వేసిన అస్త్రం ఏమిటి?

1) వాయవ్యం 2) రౌద్రం 3) ఐంద్రం **4) ఆగ్నేయం**

196. సముద్రాన్ని దాటిన రాముడు, తన వానరసేనతో ఎక్కడ విడిది చేసాడు?

1) **<u>సువేలపర్వతం</u>** 2) మలయపర్వతం 3) త్రికూట పర్వతం 4) ప్రస్రవణం

197. ఏ జంతువుగా పొరబడి, దశరథుడు ఒక మునిబాలుడిని చంపాడు?

1) పులి 2) జింక **<u>3) ఏనుగు</u>** 4) పులి

198. రాముడు శబ్దభేది విద్యను వాడిన సందర్భం ఏది?

1) శంబూకవధ **<u>2) తాటకావధ</u>** 3) కుంభకర్ణవధ 4) ఖరవధ

199. యుద్ధానికి ముందు రాముడు, రావణుడి దగ్గరకు దూతగా ఎవరిని పంపాడు?

1) హనుమంతుడు 2) ద్వివిదుదు **<u>3) అంగదుడు</u>** 4) కేసరి

200. మూర్ఛిల్లిన లక్ష్మణుడికి, హనుమంతుడు తెచ్చిన దివ్యౌషధులతో చికిత్స చేసినది ఎవరు?

1) జాంబవంతుడు 2) నీలుడు **<u>3) సుషేణుడు</u>** 4) గంధమాదనుడు